నంగునూరులో పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణలో మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

పోరాట యోధుడు పాపన్నగౌడ్

మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నంగునూరు, ఆగస్టు 18 : కులం, మతం జాతి లేకుండా సమసమాజ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. నంగునూరులో ఆదివారం పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన అడుగు జాడల్లో ముందుకు సాగాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ..

సిద్దిపేట టౌన్,ఆగస్టు 18 : సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ శ్రీనివాస్ తల్లి ఆదివారం మృతి చెందింది. ఈ మేరకు మాజీమంత్రి; ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఆమె మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే హరీశ్ రావు

అనురాగానికి ప్రతీక.. రక్షా బంధన్

సిద్దిపేట టౌన్,ఆగస్టు 18 : అన్నా చెల్లెళ్ల అనురాగానికి రాఖీ పండుగ ప్రతీక అని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ఆదివారం జిల్లా ప్రజలకు రక్షా బంధన్ పండుగ శుభాకాంక్షాలను తెలిపారు. బీఆర్ఎస్ మహిళా నాయకురాలు ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఎకో ఫ్రెండ్లీ రాఖీలు కట్టారు. అనంతరం సిద్దిపేట పట్టణం లో జరిగిన పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

భూంపల్లిలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి,(అక్బర్‌పేట-భూంపల్లి), ఆగస్టు 18 : అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లిలో ఆదివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మమతకు రూ.15 వేలు, రాజయ్యకు రూ.25,500, దేవయ్యకు రూ.8,500 వేలు చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. మోతెలో చాకలి బాలయ్యకు రూ.12,500, నర్సింహులుకు రూ.15 వేలు చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులను మోతె మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ అందజేశారు.

కొమురవెల్లిలో..

కొమురవెల్లి, ఆగస్టు 18 : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని బీఆర్ఎస్ నాయకుడు ఏర్పుల మహేశ్ అన్నారు. ఆదివారం బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఏర్పుల మహేశ్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. నాయకులు గొటె రవి, విరాట్ బాబు, ముత్యం నాగరాజు, చిగురుపల్లి నాగరాజు, సురేశ్ తదితరులు ఉన్నారు.

పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

అక్కన్నపేట, ఆగస్టు 18 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన 2002-2003 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి పదో తరగతిలో 60 మంది విద్యార్థులకు 54 మంది కార్యక్రమానికి హాజరయ్యారు. పాఠశాలలో అలనాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

గజ్వేల్, ఆగస్టు 18 : గజ్వేల్ పట్టణంలోని ప్రజ్ఞాపూర్ మార్గంలోని సంతోష్ థియోటర్ వద్ద డివైడర్ మధ్యలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఏర్పాటుకు ఆదివారం హైందవ సోదరుల ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. జయంతిని పురస్కరించుకొని నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, మాజీ చైర్మన్ భాస్కర్, హైందవ సోదరులు బాలకుమార్, రమేశ్, అరవింద్, ఎన్సీ. సంతోష్, సందీప్, బోస్, నర్సింహులు, లక్ష్మీనర్సింహారెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి భూమిచేస్తున్న నాయకులు

స్నేహితురాలికి ఆర్థిక సాయం

స్నేహితురాలికి నగదును అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

అక్కన్నపేట, ఆగస్టు 18: మండలంలోని అంతకపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 2003-2004 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి పుష్ప అనారోగ్యంతో బాధపడుతున్నది. ఈ విషయం తెలుసుకున్న ఎస్సెస్సీ బ్యాచ్ స్నేహితులు ఆదివారం అంతకపేటలోని పుష్ప ఇంటికి వెళ్లి రూ. 38,500 నగదును అందజేశారు. స్నేహితులు సరిత, రమ, స్వప్న, జాఫర్, రాజు, రాజశేఖర్ ఉన్నారు.

కుకునూరుపల్లిలో..

కొండపాక(కుకునూరుపల్లి), ఆగస్టు 18 : కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లికి చెందిన దేశెట్టి స్వామి అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న స్వామి చిన్ననాటి స్నేహితులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించడంతో పాటు మైత్రి పౌండేషన్ ద్వారా రూ. 15వేల ఆర్థికసాయం అందజేశారు.

సిద్దిపేట టౌన్, సిద్దిపేట కమాన్ : పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

గజ్వేల్‌లో పాపన్న జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

మిరుదొడ్డి: భూంపల్లిలో సర్వాయి పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

హుస్నాబాద్‌రూరల్: పాట్లపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు

పాపన్నగౌడ్‌కు నివాళి

బెజ్జంకిలో నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నేతలు

జగదేవ్‌పూర్ : పాపన్న జయంతిలో పాల్గొన్న నాయకులు

దుబ్బాకలో నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

కొండపాకలో నివాళులర్పిస్తున్న గౌడసంఘం నాయకులు

హుస్నాబాద్‌లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో నివాళులర్పిస్తున్న కల్లుగీత కార్మిక సంఘం నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట): గాగిళ్లాపూర్‌లో పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కేజీకేఎస్ నాయకులు

మిరుదొడ్డిలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాల వేస్తున్న గౌడ సంఘం నాయకులు

సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గౌడసంఘం నేతలు, ప్రజాప్రతినిధులు ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.

-సిద్దిపేట జిల్లానెట్‌వర్క్, ఆగస్టు 18

కొమురవెల్లిలో పాపన్నకు నివాళులర్పిస్తున్న గౌడసంఘం నాయకులు

రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం

తొగుట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, ఆగస్టు 18 : ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీ అందిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పి రైతలకు మోసం చేసిందని మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి విమర్శించారు. తొగటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నల్ల జెండాలతో నిరసన తెలిపారు. మాజీ మండలాధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు స్వామి, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, లక్ష్మారెడ్డి, రాజు, స్వామిగౌడ్, రమేశ్, మల్లేశం పాల్గొన్నారు.

తొగటలో నల్లజెండాలతో నిరసన తెలుపుతున్న మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి

రుణమాఫీ కాలేదని రైతుల ధర్నా

తోటపల్లి స్టేజీ వద్ద రాజీవ్ రహదారిపై ధర్నా చేస్తున్న రైతులు, బీఆర్ఎస్ నేతలు

బెజ్జంకి, ఆగస్టు 18 : రుణమాఫీ కాలేదని తోటపల్లి స్టేజీ వద్ద రైతుల, బీఆర్ఎస్ నేతలు ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నయామోసం చేసిందన్నారు.

సీఎం ఘోరంగా విఫలం

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఆగస్టు 18 : చెప్పిన మాటకు కట్టుబడి ఉండకుండా రుణమాఫీ చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని ఉమ్మడి మిరుదొడ్డి మండల మాజీ ఎంపీపీ పంజాల కవితా శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు భాగ్యలక్ష్మీ చిరంజీవి, పరశురాములు విమర్శించారు. అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని ఖాజీపూర్‌లో రైతులు, బీఆర్ఎస్ నాయకులు సీఎం దిష్టి బొమ్మను దహనం చేశారు.

మిరుదొడ్డి లో..

మిరుదొడ్డి, ఆగస్టు 18 : రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తూ మండలాధ్యక్షుడు తోట అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మల బాల్‌రాజు ఏర్పాటు చేసిన సమావేశంలో విమర్శించారు. నాయకులు బాబు, గొల్ల రాములు, సల్లురి మల్లేశం, వెంకటయ్య, చంద్రం, కనుకయ్య, మల్లయ్య, ఎల్లం, శేఖర్ పాల్గొన్నారు.

మిరుదొడ్డి: ఖాజీపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న రైతులు

రాజ్యలక్ష్మిని ఆశీర్వదించిన కెప్టెన్ దంపతులు

హుస్నాబాద్, ఆగస్టు 18: నేషనల్ లేబర్ కోఆపరేటివ్ ఫెడరేషన్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి జన్మదినం సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు-సరోజినీ దంపతులు హన్మకొండలోని నివాసంలో ఆదివారం కలిశారు. కెప్టెన్ లక్ష్మీకాంతరావుతోపాటు మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ నుంచి రాజ్యలక్ష్మి ఆశీర్వాదం తీసుకున్నారు. వారివెంట ఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్, బీఆర్ఎస్ నాయకులు గందె చిరంజీవి, యాస శ్రీనివాస్, విజయభాస్కర్, ప్రేమ్ తదితరులు ఉన్నారు.

కెప్టెన్ దంపతులు, మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌తో దండుగుల రాజ్యలక్ష్మి

పుట్‌బాల్ టోర్నీ విజేత మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్

సిద్దిపేట కమాన్, ఆగస్టు 18 : స్కూల్ లెవల్ పుట్‌బాల్ టోర్నమెంట్‌లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ విజేతగా నిలిచింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట పుట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నీలో పట్టణంలోని దాదాపు 10 పాఠశాలల టీమ్‌లు పోటీల్లో పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ అంబిటాస్, తెలంగాణ మైనార్టీ స్కూల్ మధ్యలో జరుగగా 3-2 గోల్స్‌తో మైనార్టీ స్కూల్ అంబిటాస్ స్కూల్‌పై విజయం సాధించి కప్ గెలుచుకున్నది. ప్రిన్సిపాల్ నాగభూషణం జ్ఞాపికను అందజేశారు. కోచ్ అక్బర్ నవాబ్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సర్వాయిపేట అభివృద్ధికి నిధులు విడుదల

హుస్నాబాద్, ఆగస్టు 18 : సర్దార్ సర్వాయిపాపన్న సొంత గ్రామమైన హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండలం సర్వాయిపేట గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం రూ.4.70కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం తెలిపారు. బహుజనులను ఐక్యం చేసి రాజ్యాధికారాన్ని సాధించాలనే లక్ష్యంతో పోరాటాలు చేసిన పాపన్న నడయాడిన గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలాంగా స్పందించి నిధుల మంజూరుకు అనుమతులు ఇచ్చారని మంత్రి పేర్కొన్నారు. పాపన్న జయంతిన ఆయన స్వ గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడం ఆనందంగా ఉందని తెలిపారు.

ఎల్లమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు

తొగుట, ఆగస్టు 18 : ఎల్లమ్మ తల్లీ చల్లగా చూడాలని వర్షాలు కురుపించి కరువు నుంచి కాపాడాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కోరుకున్నారు. మండలంలోని పెద్దమాసాన్‌పల్లిలో ఎల్లమ్మ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు కంది రాంరెడ్డి నూతన గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, గ్రామ అధ్యక్షుడు బోయిని శ్రీనివాస్, తగరం అశోక్, నాయకులు ఉన్నారు.

పెద్దమాసాన్‌పల్లి ఎల్లమ్మతల్లి దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

దుబ్బాక, ఆగస్టు 18 : దుబ్బాక నియోజకవర్గంలో ఆదివారం పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. దుబ్బాకలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బనాల శ్రీనివాస్ కూతురు వివాహానికి రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వాదించారు.

రిటైర్డ్ ఎంఈవో తుంగ రామస్వామి మృతి

అంత్యక్రియల్లో పాల్గొని సంతాపం తెలిపిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

రామస్వామి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 18 : చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన 'నమస్తే తెలంగాణ' చేర్యాల ఆర్సీ ఇన్‌చార్జి తుంగ పవన్‌కుమార్ తండ్రి, రిటైర్డ్ ఎంఈవో తుంగ రామస్వామి (85) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా, ఎంతవోగా చేర్యాల ప్రాంతంలో విద్యాభివృద్ధికి రామస్వామి ఎంతగానో కృషి చేశారని పలువురు ఉపాధ్యాయులు గుర్తు చేశారు. రామస్వామి అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన ఆకునూరులో ఆదివారం నిర్వహించారు. అంత్యక్రియలకు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

చాట్లపల్లిలో ఘనంగా బీరప్పకు బోనాలు

జగదేవ్‌పూర్ మండలంలోని చాట్లపల్లిలో ఆదివారం కుర్మ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప, పోచమ్మలకు బోనాలు తీశారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని అమ్మవార్లకు బోనాలు సమర్పించారు.

-జగదేవ్‌పూర్, ఆగస్టు 18

కల్వర్టులో పడి వ్యక్తి మృతి

దుబ్బాక,ఆగస్టు18 : ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ వాహన చోదకుడు కల్వర్టులో పడి మృతి చెందిన సంఘటన భూంపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని చిట్టాపూర్ సమీపంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీర్‌రావుపేట మండలం శ్రీగాధ గ్రామానికి చెందిన బందెల రాజు (40) కొంతకాలంగా సిద్దిపేటలో ఉంటున్నారు. శనివారం సాయంత్రం సిద్దిపేట నుంచి ఆయన తన స్వగ్రామమైన శ్రీగాధకు ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. మార్గ మధ్యలో అక్బర్‌పేట-భూంపల్లి మండలం చిట్టాపూర్ శివారులో (సిద్దిపేట-రామయంపేట రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి.) వేగంగా వెళ్తున్న రాజు అదుపుతప్పి కల్వర్టులో పడిపోయాడు. ఆదివారం ఉదయం అటుగా వెళ్తున్న ప్రయాణికులు చూసి, స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు భూంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ నేతల పరామర్శ

కోహెడ, ఆగస్టు 18 : మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఓరుగంటి అశోక్‌రెడ్డి తండ్రి మోహన్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం కోహెడ మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు ఆవుల మహేందర్, మండల బహుళ సంఘం అధ్యక్షుడు కోహెడ పరశురాములు గౌడ్ పరామర్శించారు. నాయకులు ఇప్పరపల్లి కృష్ణమూర్తి, సంది శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు తోట ఆంజనేయులు, యామ రాజు, నాయకులు బత్తిని తిరుపతి, అన్నాడి రాజిరెడ్డి, తిప్పారపు అనిల్, తోట రాజ్‌కుమార్, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

ఆటో ఢీకొని వ్యక్తి మృతి

గజ్వేల్, ఆగస్టు 18 : ఆటోను బైక్ ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అహ్మదీపూర్ గ్రామ శివారులో చోటుచేసుకున్నది. సీఐ సైదా తెలిపిన వివరాల ప్రకారం.. కొల్గూర్ గ్రామానికి చెందిన నీరుడి లక్ష్మయ్య(53)శనివారం రాత్రి అహ్మదీపూర్ సమీపంలోని పెట్రోల్ బంక్‌లో బైక్‌లో పెట్రోల్ పోయించుకొని వర్షంలో ఇంటికి వెళ్తున్నాడు. రోడ్డు పక్కన నిలిపి ఉన్న ఆటోను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

కొండపాక(కుకునూరుపల్లి), ఆగస్టు 18 : పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దామని దుద్దెడ పంచాయతీ కార్యదర్శి చక్రపాణి అన్నారు. ఆదివారం కొండపాక మండలంలోని దుద్దెడలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆకులు, పూలతో తయారు చేసిన ఎకో ఫ్రెండ్లీ రాఖీలను ఆడపడుచులకు అందజేశారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాడానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు రెండు పతకాలు

సిద్దిపేట కమాన్, ఆగస్టు 18 : మెదక్‌లో రాష్ట్రస్థాయి సీనియర్ అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. రాఘవాపూర్ చెందిన జంగు సాగర్ పురుషుల లాంగ్ జంప్ విభాగంలో కాంస్య పతకం, టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ మిట్టపల్లి వ్యాయామ ఉపాధ్యాయురాలు కల్పన మహిళల లాంగ్ జంప్ విభాగంలో కాంస్య పతకం సాధించారని జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పరమేశ్వర్, వెంకటస్వామిగౌడ్ తెలిపారు.

కఠిన శిక్ష విధించాలి

సిద్దిపేట, ఆగస్టు 18 : కోల్‌కతాలో వైద్య విద్యార్థిపై జరిగిన అఘాయిత్యానికి నిరసనగా మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో ఆదివారం కాగడాల ప్రదర్శన నిర్వహించారు. కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ ప్రతినిధులు సంతోశ్, శివకుమార్, కిరణ్, గణేశ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల ఏకీకరణతోనే రాజ్యాంగ పరిరక్షణ

గజ్వేల్, ఆగస్టు 18: బహుజనుల ఏకీకరణతోనే రాజ్యాంగాన్ని రక్షించుకోగలమని బాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య అన్నారు. ఆదివారం గజ్వేల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాంసెఫ్ మహాసభల గోడపత్రికను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని మార్చుతామన్న బీజేపీకి ఎన్నికల్లో ప్రజలు కట్టడి చేసి తగినబుద్ధి చెప్పాలన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 11వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, డీబీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతగా పద్మశాలీ సంఘం ఎన్నికలు

సిద్దిపేట టౌన్, ఆగస్టు 18 : రాష్ట్ర పద్మశాలీ సంఘానికి అధ్యక్ష ఎన్నికలు ఆదివారం ప్రశాంతగా ముగిశాయి. జిల్లా కేంద్రం సిద్దిపేట మార్కండేయ దేవాలయ పోలింగ్ కేంద్రంలో పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్ష పోటీలో నిలిచిన సిద్దిపేట బిడ్డ బూర మల్లేశం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి సతీశ్,ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్ మట్లాడుతూ జిల్లా కేంద్రం సిద్దిపేట, గజ్వేల్,హుస్నాబాద్, దుబ్బాక, మార్కండేయ ఆలయల్లో బ్యాలెట్ విధానం ద్వారా ఎన్నికలు నిర్వహించామన్నారు.

వనభోజనాలకు కోహెడ పద్మశాలీలు

కోహెడ, ఆగస్టు 18 : కోహెడ మండల కేంద్రంలోని పద్మశాలీ కులస్తులు మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గొరిట్యాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో తంగళ్లపల్లి గ్రామం శివారులలోని వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో వనభోజనాలకు వెళ్లారు. పద్మశాలీ కులస్తులు సకుటుంబ సమేతంగా వనభోజనాలు చేశారు. అనంతరం గుట్టపైనే ఆటలు ఆడి పాటలు పాడారు. చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం క్రీడాపోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల శ్రీనివాస్, కొండబత్తిని రాజలింగం, గోవిందు సురేశ్, ఆకుబత్తిని శ్రీనివాస్, గాదాసు నరేందర్, గొరిట్యాల లక్ష్మణ్, గాదాసు శ్రీనివాస్, నరాల అశోక్, నరాల శ్రీకాంత్ పాల్గొన్నారు.